# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు : సీఐ సుమన్ 2

సంపుటి : 01 | సంచిక : 311 | వరంగల్ | ఆదివారం, 20 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02

# కేసీఆర్ కుటుంబానికి దశాబ్ద కింద ఉన్న ఆస్తులు ఎన్ని..!

- 2024లో ఉన్న ఆస్తులు ఎన్ని..?
- అసెంబ్లీలో సీఎం వెల్లడించారు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పాలకుర్తి వాణి, రఘునాథపల్లి : కేసీఆర్ కుటుంబానికి 2014లో ఉన్న ఆస్తులు ఎన్ని 2024లో ఉన్న ఆస్తులు ఎన్నో తెలంగాణ ప్రజలకు చెప్పాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. జనగాం జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మిషాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ..... తెలంగాణ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల కుటుంబం 10ఏళ్లలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని వందల ఎకరాల భూమిని ఆక్రమించుకురాని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు ధరణిని అడ్డంపెట్టుకొని ఏ రకంగా పేదల భూములను ఆక్రమించుకున్నారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వివరాలతో సహా వెల్లడించారాని తెలిపారు. కేసీఆర్ కుటుంబానికి 2014ఎన్నికల అఫిడవిట్ లో ఒక్క ఎకరం లేదని చెప్పి 2024 వచ్చే సరికి వందల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులన్నీ కూడా అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా సంపాదించినవే అని ఆరోపించారు. 2014కు ముందు మీ ఆస్తులు ఎన్ని ఇప్పుడు మీ ఆస్తులు ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు.నిజంగా మీరు నీతిమంతులే అయితే 2014 లో ఉన్న ఆస్తులు ఎన్ని 2024లో ఉన్న ఆస్తులు ఎన్ని....? ఆ ఆస్తులు ఎలా వచ్చేయో తెలంగాణ ప్రజలకు చెప్పి నిజాయితీ నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, వివిధ శాఖల అధికారులు, జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## గణపతి పూజలు నిర్వహించిన డీసీపీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్ర రాజీవ్ చౌరస్తాలోని జనగామ రోడ్డులో విఘ్నరాజా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునికీ పూజలు కొనసాగుతున్నాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు 14 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని జనగాం డిసిపి రాజమహేంద్ర నాయక్ పరిశీలించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక గ్రూప్ సభ్యులకి తగు సూచనలు చేసి,గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని డీసీపీ రాజ మహేంద్ర నాయక్, సూచించారు. అనంతరం నిర్వాహకులు డిసీపీ కి శాలువతో సత్కరించారు. పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ భరత్ సుమన్, ఎస్ ఐ పవన్ కుమార్ పాల్గొన్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# పాలకుర్తి గణపతులను తొర్రూరు చెరువులలో నిమజ్జనం చేయాలి

- **ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ వెస్ట్ జోన్ రాజ మహేంద్ర నాయక్**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గణేష్ నిమజ్జనం చేసే చెరువులను, ప్రాంతాలను జనగామ జనగామ డీసీపీ వెస్ట్ జోన్ రాజా మహేంద్ర నాయక్, జనగాం జిల్లా పాలవకుర్తి మండలం తొర్రూరు (జె) గ్రామంలోని చెరువు గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు సిబ్బందికి, నిర్వాహకులకు సూచించారు.అనంతరం పాలకుర్తిలోని గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ భరత్, ఎస్ఐ పావన్ కుమార్, పాలకుర్తి పాల్గొన్నారు. పాలకుర్తి గ్రామంలో ప్రతి సంవత్సరం నిమజ్జనం నిర్వహించే కోనమ్మకుంటలో నీరు లేని కారణంగా, ఈ సంవత్సరం గణేష్ నిమజ్జనం తొర్రూరు (జె) చెరువు వద్ద నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు.





# ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు

- **సీఐ భరత్ సుమన్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్య, విద్యార్థులకు సకల సౌకర్యాలు కలిగి ఉన్నాయని, విద్యార్థులు పాఠశాలలో చదవాలని పాలకుర్తి సీఐ భరత్ సుమన్ అన్నారు.గాదెపాక చారిటబుల్ ట్రస్ట్ (SSA) వ్యవస్థాపకులు గాదెపాక సంపత్ కుమార్, అనూష దంపతులు పాలకుర్తి ఎంపీపీస్ విద్యార్థులకు రూ.80 వేలు విలువగల టీ షర్ట్స్ పాంట్స్ ను, పాఠశాలలో చదువుతున్న వారి అబ్బాయి గాదెపాక సమర్పన్ రాజ్ జన్మదిన సందర్భంగా అందజేయగా పాలకుర్తి పట్టణ భరత్ సుమన్ పంపిణీ




చేశారు. సమర్పన్ రాజ్ ను దీవించి, మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల గురించి తన గత ప్రభుత్వ పాఠశాల అనుభవాలను కూడా విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ అధ్యక్షతన,AAPC చైర్మన్ శ్రీలత , ఆనందం, మోజస్ , సాలమన్ , శాగంటి సత్యనారాయణ (Rtd.RTO), నామాల పరశురాములు ( VRO), గాదెపాక ఎల్లయ్య గాయాల సాలయ్య , గాదెపాక యాకయ్య, (సెక్రటరీ) , గుండే సారయ్య , చిదురాల ఎల్లయ్య,(సిరి NGO), పేరెంట్స్, సమావేశంలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించారు . పాఠశాలవిద్యార్థులు ,ఉపాధ్యాయ బృందం గాదెపాక ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.









# హిందీ దివాస్ మహోత్సవం

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :** హిందీ దివాస్ మహోత్సవం సందర్భంగా స్టేషన్ఘన్పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కవి పరిచయాలు, కవితలు,ఉపన్యాసాలు, నాటకాలు, కృత్యాలు, ఎన్నో సంస్కృత కార్యక్రమలతో ఘనం గా జంపారు. హిందీ ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్, వనిత ప్లాటినం క్లబ్ వారు సన్మానించారు .ఆ పాఠశాల సీనియర్ హిందీ ఉపాధ్యాయని రాగమణి ధంపతులు స్వామి పాఠశాల కు రూ 5 వేయిల విలువ గల,రంగస్థల తెర, కార్పెట్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు M. సంపత్ కుమార్, రవి కుమార్, శ్రీకాంత్, రాగమని మంజుల, రజని, శైలజ, జలజ, కరణకర్ పాల్గొన్నారు.

# ఫలించిన బీఆర్ఎస్ న్యాయ పోరాటం

**దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విజయం**

**టీఎస్ జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్**




**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** ఫిరాయింపు రాజకీయాలకు గట్టి హెచ్చరి ఆని,పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ సాగించిన న్యాయ పోరాటానికి తెలంగాణ హైకోర్టు తీర్పు విజయం చేకూర్చిందని టీఎస్ జీసీసీ మాజీ చైర్మన్, BRS పార్టీ రాష్ట్ర నాయకులు అభిమాన్ గాంధీ నాయక్ అన్నారు.బీఆర్ఎస్ బిఫం తరపున ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లో చేరి MLA పదవికి రాజీనామ చేయకుండనే కాంగ్రెస్ పార్టీ బి ఫామ్ తో సికింద్రాబాద్ MP గా పోటీ చేసిన దానం నాగేందర్ పై రాష్ట్ర హైకోర్టు అనర్హత వేటు వేయడం బీఆర్ఎస్ న్యాయ పోరాటానికి దక్కిన కీలక ఫలితమన్నారు. హైకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా మారిందని తెలిపారు.



ప్రకృతి పచ్చదనం వినాయక కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు..



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341